ఆమెను
సొంతం చేసుకోడానికి
అతను వేసిన
పథకం ఫలించిందా?

# మనస్వి కథ

## ప్రళయం కాదు ప్రణయం

స్కూటర్ స్టార్ట్ చెయ్యబోతున్న విజయ్ ఎవరిదో పిలుపు విని తల తిప్పేడు. పెద్ద పెద్ద అడుగులు వేస్తూ సమీపిస్తోంది మాధురి.

"ఇంటికేనా?" అనడిగిందామె.

"రోడ్డెక్కేంతర్వాత ఎటుపోవాలో ఆలోచిస్తూ వుంటాను. ఏం అలా అడుగుతున్నారు?" అన్నాడు విజయ్

మాధురి వాచ్ చూసుకుంది. సాయంత్రం ఐదున్నర దాటింది.

"ఎక్కడైనా వెళ్ళాలనుకున్నారా? చెప్పండి. మిమ్మల్ని దింపేసి, నా దారిన నేను వెళతాను అన్నాడు" విజయ్ సెర్చింగ్‌గా ఆమె ముఖంలోకి చూస్తూ.

"బీచ్‌కి వెడితే బావుంటుందనిపించింది. ఈ వాళ మీతో కలిసి." అంది మాధురి.

"నాతో కలిసా?" అని నవ్వేడు విజయ్ .

"మీకు బావుంటుందని అనిపించింది, నాకు బాగుండాలని ఎక్కడేనా రాసుందా?" అన్నాడు.

మాధురి తీవ్రంగా చూసింది.

"ఉన్నమాట అన్నాను, అంతకోపంగా చూడకండి. భస్మమైపోతాను. అయినా నేననేది అలా రాసుండదని, కాని నాకిష్టం లేదని చెప్పానా? లేదండీ! చెప్పలేదు. అర్థంగాక అడుగుతున్నాను, అసలు మీకీ ఆలోచన ఎందుకొచ్చింది? మీకిప్పటిదాకా యిల్లూ, ఆఫీసు తప్ప, సాగరతీరం, వేసవి సాయంకాలం, లయబద్ధమైన తరంగ సంగీతం, అస్తమయార్కుని అరుణ



గాలి, అనంత జలరాసిలో ఒయ్యారంగా కదిలే ఓడలు... వీటిని గురించిన తలంపు వుండే అవకాశం లేదనుకున్నాను.'' అన్నాడు

''ప్రకృతి సౌందర్యం ఎరగని జడపదార్థాన్ని అనుకున్నారా?'' అనడిగింది మాధురి సీరియస్‌గానే.

ఆమె ఉడుక్కుంటోందని గ్రహించాడు విజయ్. అంతకన్నా ఎక్కువగా ఆమెని రెచ్చగొట్టడం ఇష్టంలేక స్కూటర్ స్టార్ట్ చేశాడు మౌనంగా.

"ఎక్కండి మిమ్మల్ని బీచ్‌లో డ్రాప్ చేసి నా దారి నే చూసుకుంటాను" అన్నాడు కూర్చుంటూ.

"మళ్ళీ ఆ మాటేవిటి విజయ్! నాతోపాటు కాస్సేపు కూర్చుని, నాలుగుమాటలు మాట్లాడే అవకాశం వుంటే... పదండి. లేదంటే బస్సులో కొంపకి వెళ్ళిపోతాను" అన్నది మాధురి మొండిగా.

"ఆల్‌రైట్. మీ ఇష్టం! కాని ఒక్క షరతు. శనక్కాయలు, ఐస్‌క్రీమ్ ఇప్పిస్తానంటేనే!" అన్నాడు విజయ్.

"మీకేం కావాలన్నా ఇప్పిస్తాను. డోంట్‌వర్రీ!" అంటూ వెనకాల ఎక్కి కూర్చుంది మాధురి. అతని బుజంమీద చెయ్యి వేసింది.

"మాధురీ! నేనిందాక చెప్పినవి మీరిప్పించగలరు. ఇంకా కావాలంటే కూల్‌డ్రింక్, కాఫీ, టీ, లేకుంటే టిఫిన్లు వగైరా ఇప్పించేస్తారు. కాని నాకు కావలసినవి 'అన్నీ' మీరు ఇవ్వలేరు. ఆ స్వభావం మీకు లేదు" అన్నాడు విజయ్.

స్కూటర్ రివ్వున దూసుకుపోతోంది.

మాధురి ఆలోచిస్తున్నది. మొదట్నుంచీ విజయ్ చాలా మొండిఘటం. తనకే అనుకుంటే తనకన్నా పట్టుదల ఎక్కువ. అతనీవూరు ట్రాన్స్‌ఫరై వచ్చింతరవాత మూడు నాలుగు మాసాలు ఎవరి సంగతీ పట్టనట్లు, ఎవరితోనూ సంబంధం లేనట్టు ప్రవర్తించేదు. ఆఫీసులో వున్న మిగతా వెకిలి వాళ్లలో అతనొకడు కానందుకు తను చాలా ఆనందించింది. అయితే ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదు.

"మాధురిగారూ! మీరు చాలా త్యాగమూర్తులని విన్నాను!". అన్నాడతనో రోజు లంచవర్లో కాంటీన్లో నిలబెట్టి.

ఒళ్ళు మండిపోయింది తనకి.

"ఎక్కడ విన్నారు?" అడిగింది తను ఎర్రదనం మొహాన పులుముకుని.

"కొందరు ఆడవాళ్ళని కోపంగా వుంటే చూళ్ళేం. కొందరు మీలాంటి వాళ్ళని మరీ మరీ చూడాలనిపిస్తుంది. ఎందుకని?" అడిగేడతను.

"దృష్టి దోషం అయివుంటుంది".

"నేనలా అనుకోనండీ! మీ ముఖంలో అంత అందాన్ని పొదిగిన సృష్టికర్తకి జోహారైపోతాను."

"నేనడిగింది ఒకటైతే మీరు మరేదో చెప్తున్నారు?"

"సారీ మేడమ్! నేను విన్నదెక్కడ అనిగదా మీరు అడిగింది! మన కొలీగ్స్ అంతా అంటున్నారు! వింటున్నాను!"

"అదే కాదు! వాళ్ళింకా ఎన్నెన్నో అంటూ ఉంటారు! ఆ అడ్డమైన వాగుళ్ళా విని నన్నడుగుతూ వుంటారా?"


"నో, నో! నేనంత మూర్ఖుణ్ణి కానండీ! నాకు నచ్చిన విషయాలే అడుగుతాను. అది నా స్వభావం. అసలు మిమ్మల్ని చూసిందగ్గిర్నుంచీ మీలో ఏదో ప్రత్యేకత వున్నదని నా అంతరాత్మ

ఘోషిస్తూనే వుంది.''

ఇలాంటి అభినందనలు, వాటి వెనకాల తొంగిచూచే భావాలు గ్రహించి అసహ్యించుకొనేది తను. అయిష్టతని ప్రదర్శించి గట్టిగా చెప్పేక వ్యక్తమైన అభిశంసనలు భరిస్తూనే వచ్చింది. ఇప్పుడు విజయ్ చెప్తున్న మాటలు విన్నాక తనలో అదే అసహ్యం. అతను కూడా అందరిలో ఒకడైపోయినందుకు బాధపడి, సంభాషణ పొడిగించడం గిట్టక, టిఫిన్ బాక్సులో సగం మిగిలిన ఉప్మాని డస్ట్‌బిన్‌లో ఒంపేసి కాఫీ కూడా తాగకుండా ఆఫీసులోకి వెళ్ళిపోయింది తనారోజు.

కాని అతను తనని అంతటితో ఒదిలిపెట్టలేదు. వెంటపడి పీడిస్తూనే వుండేవాడు. వయసులోవున్న పెళ్ళిగాని ఆడపిల్లల ఒంటరి జీవితాన్ని చూసి లొట్టలేస్తూ, వికారాలోడుతుండే వారిలాగా వెంపర్లాట లేదు. అయినదానికీ కానిదానికీ కలగజేసుకోవటం, మనసు మురుక్కుమనేలా, తన జీవిత విధానాన్ని వెక్కిరించినట్లు మాట్లాడటం, వ్యక్తిగతమైన అభిప్రాయాన్ని ఖండించటం బాధాకరంగా వుండేది తనకి. ఎన్నోసార్లు నిగ్రహం కోల్పోయే పరిస్థితి కల్పించేడు. అయినా తన కోపాన్ని బైటపెట్టకుండా మౌనమే సమాధానంగా తప్పించుకునేది.

అయినా అతనిలో మార్పులేదు. కనీసం తను చాలా బాధపడుతున్నట్లు గ్రహించిన సూచన కూడా అతనిలో కనిపించేదికాదు. అతనెవరు? తనెవరు? ఒకే ఆఫీసులో పనిచేస్తున్నంత మాత్రాన తన ప్రైవసీలోకి తొంగిచూడాల్సిన అవసరమేముంది? అతనికా హక్కు ఎక్కడుంది? ఇలా అతనాలోచించగలిగితే తనకీ బాధ వుండేదికాదు. కలగలేదు గనుకే తనిలా హింస అనుభవిస్తోంది. ఎన్నోసార్లు అనుకునేది తను, అతన్ని గురించి అసలు



ఆలోచించకూడదని. కాని ఆ అవకాశం యిస్తేగా!

ఇంకోరోజు ఆఫీసయ్యాక సిటీ బస్సుకోసం స్టాప్‌లో నిలబడింది తను. సన్నగా వర్షపు జల్లు పడుతోంది. తుంపరే అయినా తల తడవకుండా పైటకొంగు చుట్టూ కప్పుకుంది. అతను పక్కకి వచ్చి నిలబడ్డాడు.

''సిటీ కోసం నిలబడ్డట్టున్నారు?'' అన్నాడు. సిగరెట్టు పొగ విలాసంగా వదుల్తూ.. ఒళ్ళు మండింది తనకి.

''స్టాప్‌లో బస్సుకోసం కాకపోతే దేనికి నిలబడతారు? అదీ ఓ ప్రశ్నేనా? మీరిలా వచ్చారెందుకు? స్కూటరుందిగా?'' అన్నది తను.

''అపశ్రుతి అంటారు చూడండి! అది జీవితంలోనే కాదండీ! అప్పుడప్పుడు స్కూటరు ప్రయాణానికి కూడా వస్తూవుంటుంది. మానవ శరీరం లాగే స్కూటరు కూడా ఓ యంత్రమేనండీ! రోగాలూ, రొష్టులూ శరీర సహజమైతే, పంక్చర్లు, బోల్టులు ఊడిపోవడాలు, పార్టులు దెబ్బతిని పోవటాలు యంత్రానికి సహజం! ఒంటి జబ్బులకి డాక్టర్లూ, యంత్రం జబ్బులకి మెకానిక్కులూ ప్రాణదాతలు! వీళ్ళే లేకపోతే అవీ యివీ సాఫీగా సాగవు సుమండీ! ప్రస్తుతం నా స్కూటరు దాని ప్రాణదాత దగ్గిరుంది.'' అన్నాడతను పెద్ద ఫిలాసఫర్‌లాగా.

''మీ స్కూటర్ వేదాంతం బోధించటానికా వచ్చారిక్కడికి? ఆఫీసులోనే అనుకున్నాను, బైటకూడా ప్రశాంతంగా బతకనివ్వరా నన్ను?'' అన్నది తను సాధ్యమైనంతగా కోపం దిగమింగి.

''అంత కోపందేనికి మాధురీ మీకు! అసలు స్కూటరుండగా ఖులా వచ్చారేమిటని అడిగింది మీరు! అడక్క అడక్క అడిగారు గదాని జవాబు చెప్పినందుకు ఫలితం యిదా? ఆల్‌రైట్! తప్పేనండీ! చెంపలేసుకోమంటారా?'' అన్నాడతను.

తను మాట్లాడకుండా సిటీ బస్సు రావలసిన వైపు చూస్తూ వుండిపోయింది. కాస్సేపు అతనూ మౌనంగా వూరుకున్నాడు.

''ఇరవై ఏడు నిండి ఇరవై ఎనిమిది వచ్చింది'' అన్నాడతను ఉన్నట్టుండి. సిచుయేషన్‌తో సంబంధంలేని వాక్యం పేల్చడం అతని స్వభావం.

''ఏమిటి మీరనేది?'' అడిగింది తను అర్థంగాక.

''మీ వయస్సండీ! ఇందాక ఆఫీసులో స్టాఫ్ పర్టిక్యులర్స్ రిజిష్టర్ తిరగేస్తూ చూసేను. మీ డేటాఫ్ బర్త్‌ని బట్టి తెలిసింది!'' అన్నాడు.

'' నా వయసుతో మీకేం పని?'' అడిగింది కోపంగా.

''అబ్బే, నాకేం పనండీ? మిమ్మల్ని చూడగానే గుర్తొచ్చి ఊరికే అన్నాను. నా వయసు ముప్ఫయి? అఫ్‌కోర్స్ నా వయసుతో మీకూ పనిలేదనుకోండి! ఊరికే... మీకంటే కొద్దిగా పెద్దవాణ్ణని చెప్పటానికి అంటున్నాను. ఇద్దరు మనుషులు కలుసుకున్నప్పుడు కష్టసుఖాలు

మాట్లాడుకోవటం తప్పేంకాదు.'' అన్నాడతను కాజువల్ గా.

''వయసులు లెక్కేసుకోవటాన్ని, కష్ట సుఖాలు మాట్లాడుకోవటం అంటారు కాబోలు, నాకు తెలీదులెండి!''

''వయసు విలువ తెలిసిన పెద్దలు ఆ మాటే అంటారు మేడమ్! ఫరెగ్జాంపుల్ ఎవరో ముసలాయన కనిపించి, నాయనా నీ వయస్సెంత అన్నాడనుకోండి చెబుతాను. 'పెళ్లయిందా' అనడుగుతాడు. కాలేదు గనక లేదంటాను. ముప్పయి ఏళ్ళొచ్చినా ఇంకా పెళ్ళి చేసుకోలేదా? ఏం మనిషివయ్యా? జీవితంలో సగం వృధా అయిపోయిందిగదా అని సానుభూతి చూపిస్తాడు. 'ఏం చెయ్యను సార్! నా కలల రాకుమారి ఇంకా సాక్షాత్కరించలేదు. ఒకవేళ సాక్షాత్కరించినా కటాక్షించే అవకాశం వుందో లేదో' అంటాను. దీన్నిబట్టి మీకేం బోధపడుతోంది? వయసు అనేదానికి జీవితంలో చాలా విలువ వుంటుంది అనేగదా!''

''అదేమోగాని విజయ్ గారూ! నాకు ఓ విషయం మాత్రం పూర్తిగా అర్థమైపోయింది.''

''ఏవిటో అది?''

''మీక్కాస్త స్క్రూ లూజని!''

''నాక్కూడా ఈ మధ్య అదే అనుమానం కలుగుతోంది మేడమ్! ఈ స్క్రూ లూజ్ జబ్బు నాలో ఎప్పట్నుంచి ప్రవేశించి వుంటుందా అని తీవ్రంగా పరిశీలించాను. వన్ ఫైన్ మోణింగ్, హఠాత్తుగా జ్ఞానోదయమైంది. మీరు కనిపించాకే నేనిలా తయారయ్యానని నిర్ధారణ అయిపోయింది.''

ఉలిక్కి పడింది తను. అతను చాలా ప్రమాదకరమైన మనిషిలా తోచేడు మొదటిసారిగా. అంతేకాదు చాలా తెలివైనవాడు. ప్లాన్డ్ గా సంభాషణని మళ్లించుకొచ్చేడు. ఏదో అనబోయింది కాని ఆ లోగానే అతను అందుకున్నాడు.

''నా విషయం అలా వుంచండి మాధురీ! మరి మీ సంగతేమిటి? మీకు ఇరవై ఎనిమిది వచ్చేసింది. ఇంతవరకూ మీరూ నాలాగే ఒంటరిగా వుండిపోయారేం? మీ మనసులో కూడా ఎవరేనా కటాక్షించని కలల రాకుమారుడు కదలకుండా వుండిపోయాడా?'' అన్నాడు.

తను బ్లాంక్ గా చూసిందతనివైపు, అతను సూటిగా తన కళ్ళల్లోకి చూసేడు.



## తపన

''మా ఆయనకు నా చేత్తో కాఫీ ఇవ్వాలని నా కెంతో తపన... కానీ'' ఆగిపోయింది ఆండాళ్ళు.

''కానీ'' అడిగింది అలివేలు.

''నేను లేచేసరికే ఆయన వంట అయిపోతుంది'' దిగాలుగా చెప్పింది ఆండాళ్ళు.

—వాలి హిరణ్మయి దేవి (హైదరాబాద్)

ఆ చూపుని తట్టుకోవటం కష్టం అనిపించింది. తల తిప్పుకుంది.

''నేను చెప్పింది నమ్ముతారా విజయ్?'' అనడిగింది.

''చూడండి మాధురిగారూ! నాకు మీమీదా, మీ మాటలమీదా అంతులేని నమ్మకం. ఈ మాట మీరు నమ్మరు, నాకు తెలుసు. ఎందుకంటే మన ఆఫీసులో వున్న వెకిలి వెధవల్లో నేనూ ఒకణ్ణే అని మీరు నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయం తేలిగ్గా మారదనీ, మార్చడం నాతరం కాదనీ నేనెరుగుదును. వెల్! మీకిష్టమైతే చెప్పండి!'' అన్నాడు తను గంభీరంగా.

కొన్ని క్షణాలు వూరుకుని, ''విజయ్‌గారూ! మాది మధ్యతరగతి కుటుంబం. మా నాన్న ఓ స్టేట్ గవర్నమెంటు ఆఫీసులో ఎటెండర్‌గా చేశారు. ముగ్గురు అప్పచెల్లెళ్ళం. నేనే పెద్దదాన్ని, మాకో అన్నగారు. అతగాడు మా నాన్న రిటైరవబోయే ముందే ఉద్యోగంలో చేరేడు ఓ పెద్ద కంపెనీలో. ఆర్నెల్లు తిరక్కుండా అతని కంపెనీలోనే పనిచేస్తున్న వేరే కులం అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. అదే సమయంలో నాన్న రిటైరైపోయాడు. మా పెళ్ళిళ్ళూ, కుటుంబం జరుగుబాటూ ఓ భయంకర సమస్య. ఈ బరువు బాధ్యతలు ఎక్కడ మొయ్యాల్సొస్తుందోనని అన్నయ్య వేరుపడిపోయేడు. కొత్తల్లో నెలకి కొద్దో గొప్పో ఇచ్చేవాడు. ఆ తరువాత తనవల్లకాదని పూర్తిగా చేతులెత్తేశాడు. నాన్న కొచ్చే పెన్షను ఏమూలాకీ సరిపోదు. ఆస్తిపాస్తులూ లేవు ఓ చిన్న పెంకుటిల్లు తప్పించి. దేవుడు మా పక్షాన వున్నాడేమో అప్పటికి నాకు డిగ్రీ చేతికొచ్చింది. నాన్న నానా రకాల కష్టాలూ పడి నాకీ ఉద్యోగం వచ్చేలా చేశారు. కుటుంబానికి నేనే ఆధారమయ్యాను. మా అన్నయ్య తప్పించుకున్నాడు. నేను తప్పించుకోలేదండీ! ఆనందంగా ఆ బాధ్యత మీదేసుకున్నాను. నా తరవాత దాని పెళ్ళి చేశాను. నా చిన్న చెల్లి వీణ చాలా తెలివైంది. దానికి మెడిసిన్ చదవాలని కోరిక. మా నాన్నగారు పోయేనాటికి అది ఇంటర్ మొదటి సంవత్సరం పాసైంది. చదువు మానెయ్యమని అమ్మ శతపోరు పెట్టింది. అదలా వుంచండి. ఆవిడ నాకు సంబంధాలు మాడ్డం ప్రారంభించింది. నేను పూర్తిగా వ్యతిరేకించాను. వీణని మెడిసిన్ చదివించేదాకా పెళ్ళి చేసుకోనని ఖండితంగా చెప్పేశాను'' అని ఆగింది తను.

అతను చాలా ఎటెన్టివ్‌గా వింటున్నాడు. సిగరెట్టు వెలిగించుకున్నాడు.

''వీణ ఇంటర్ ఫస్ట్ క్లాసులో పాసైంది. ఎంట్రెన్స్‌లో మంచి రాంకు తెచ్చుకుంది. మెడిసిన్ సీటొచ్చింది. చేర్పించాను. మూడు సంవత్సరాలైపోయింది. ఇంకో రెండేళ్ళు కళ్ళు మూసుకుంటే అది డాక్టర్ వీణగా అవతరిస్తుంది. మా కలలు పండుతాయి. నా జీవితంలో అదొక్కటే ఆశ! అంతకుమించిన ఆశలూ, గొంతెమ్మ కోరికలూ లేవండీ! మగాడైవుండి, పెద్ద కుటుంబాన్ని నడివీధిలో వదిలేసిపోయాడు మా అన్నయ్య. ఆడదాన్నయినా,

పట్టుదలతో కుటుంబాన్ని నిలబెట్టుకొచ్చేనని గర్వంగా చెప్పుకోగలనండీ నేను! నాకా సంతృప్తి చాలు విజయ్!'' అన్నది తను.

''మాధురీ! యూ ఆర్ రియల్లీ గ్రేట్!'' అన్నాడు అతను. అతని పొగడ్తలో ఎంతో నిజాయితీవున్నట్లు మనసు పసిగట్టింది. నిలువెల్లా పులకరించింది తను.


''ఆఫ్టరాల్ ఓ ప్యూనుగాడి కూతురు తనకొచ్చే జీతం రాళ్ళతో కుటుంబాన్ని పోషించడం, ఓ చెల్లెలికి పెళ్ళి చెయ్యడం, ఓ చెల్లెలిని ఖరీదైన డాక్టర్ చదువు చదివించడం ఎలా సాధ్యం? ఎన్ని రకాల రహస్య వృత్తులు సాగిస్తోందో అని ఆఫీసులో చాలామంది అనుకుంటున్నారు— నాకు తెలుసు. వాళ్ళంతా మగాళ్ళు. వాళ్ళ దృష్టిలో ఆడది అంటే అంత హీనమైన మనిషి. మొదట్లో ఈ మాటలు విని ఎంతో కుంగిపోయాను. తరవాత అలవాటైపోయింది. మనసు రాయి చేసుకున్నాను విజయ్! మీకు అర్థం కాకపోయినా నా ఒంటరితనం వెనక సడలని పట్టుదల, భయంకరమైన వేదన, స్వసుఖాలపట్ల విరక్తి వున్నాయి. నేనిలాగే వుండిపోవాలని నిర్ణయించుకున్నాను. ఎవరెంత రెచ్చగొట్టినా నేను మారేది లేదు! మారతానని ఎవరైనా ఆశపడితే అది నిరాశే అవుతుంది'' అన్నది తను.

సిటీ బస్సు వచ్చింది.

''వస్తా విజయ్ గారూ! ఎక్స్‌ప్రెస్‌గా మాట్లాడివుంటే క్షమించండి'' అంటూ తను గబగబ బస్సు ఎక్కేసింది. ఇంకా అతను అక్కడే నిలబడివున్నాడు. బస్సు కదిలిపోయింది.

తన కథంతా విన్న తరవాతైనా అతను పద్ధతి మార్చుకుంటాడని చాలా ఆశపడింది. ఆ ఆశతోనే దాపరికం లేకుండా చెప్పింది. కాని అతను అంత తేలిగ్గా ఎదుటి మనిషి బాధల్ని అర్థం చేసుకునే బాపతు కాదని త్వరలోనే తేలిపోయింది.

ఆరోజు మనసు బాగాలేక ఒంటరిగా సినిమాకి వెళ్ళింది. హాల్లో వున్న కొన్ని గంటలపాటైనా ఇంటా బైటా ఎదురయ్యే చీకాకులు మరిచిపోవచ్చని. తీరా సినిమా మొదలైన పది నిముషాలకి తయారైపోయాడు. వచ్చినవాడు ఎక్కడో కూచుని ఏడిస్తే బావుండను. పక్కసీట్లోనే



## కాస్మిక్ కిరణాలు

కాస్మిక్ కిరణాలగురించి అందరికీ తెలీదు. ఈ కిరణాలు ఒకరకమయినటువంటి పరమాణు కణాలతో కూడి వుంటాయి. ఈ కిరణాలకు వున్న మహత్తేమిటంటే ఎంత దళసరిగా వున్న పదార్థంలోనుండైనా ఇవి విపరీతమైన వేగంతో చొచ్చుకొని పోతాయి. ఈ కిరణాలు బహుశా సూర్యునిమండి వస్తున్నాయని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. దీనికి కారణం సూర్యకిరణాలు ప్రసరించే విధానాలను పరిశీలించిన మీదట వెల్లడైన అంశాలే అని చెబుతున్నారు.

బైఠాయించాడు. తను సీటు మారిపోదామనుకుంది. కర్మ! ఎక్కడా ఖాళీ సీటే కనిపించలేదు. ముళ్ళమీద వున్నట్టుంది తనకి. అయినా తప్పదు. మధ్యలో లేచి వెళ్ళిపోతే ఆర్రూపాయలు వేస్ట్! పైగా యిదే సినిమాకి మరోసారి రావాలి. ఒక పిక్చర్‌కి పన్నెండు ఖర్చుపెట్టే స్తోమత లేదు తనకి.

''అదృష్టం కలిసొస్తే అత్తగారి మొగుడు మావగారవుతాడని మా మావయ్య అనేవాడు!'' అన్నాడు మెల్లిగా.

''ఎప్పుడూ మావగారే అవుతాడు. తాతయ్య అవడు'' అంది తను. కసిగా మొదలెట్టాడు సోది. ఇక సినిమా చూసే అవకాశం లేదని నిర్ధారణ అయిపోయింది. ఈ యమయాతన అనుభవించక తప్పదు. ఎరక్కపోయీ వచ్చాను, ఇరుక్కుపోయాను అన్నట్లయింది తన పని.

'' నాలాంటి అదృష్టవంతుడికి పరిస్థితులన్నీ అలా అలా అనుకోకుండా కలిసొస్తాయనుకుంటాను మేడమ్. లేకపోతే ఏమిటి చెప్పండి! మీరు సరిగ్గా నా ముందే టిక్కెట్టు తీశారు. మీ వెనకే నేను! అంతా యాదృచ్ఛికం. నాదే చివరి టిక్కెట్టు! క్షణం ఆలస్యమైతే ఈ గోల్డెన్ ఆపర్చ్యూనిటీ మిస్ అయిపోయేది. అదేనండీ! మీ పక్కన కూచుని సినిమా చూసే అవకాశం!'' అంటూ ప్రారంభించాడతను.

''ఈ దిక్కుమాలిన అవకాశానికి మీరేదో చాలా పెద్ద పేరు పెడుతున్నారు. పోనీండి, అది మీ ఆనందం! నేనెందుకు కాదనాలి? కాని ఒక్క విషయం! రోజు రోజంతా అడుక్కుని ఆర్రూపాయలు సంపాదించుకోగలిగిన ఏ బెగ్గర్ గాడికైనా ఈ అవకాశం దొరుకుతుంది వాడికి ఇంట్రెస్టుంటే!'' అన్నది తను.

అతను తన చెవి దగ్గిరిగా నవ్వేడు సన్నగా.

''అన్నట్లు బెగ్గర్ అంటే గుర్తొస్తోంది. ఈ బెగ్గర్స్‌లో చాలా కేటగిరీలున్నాయి మేడమ్! కడుపుకోసం అడుక్కునేవాళ్ళు హంగ్రీ బెగ్గర్స్! అప్పులకోసం అడుక్కునేవాళ్ళు లోన్ బెగ్గర్స్! ఇలా చెప్పుకుంటూపోతే మనకి సిగరెట్ బెగ్గర్స్, కాఫీ బెగ్గర్స్, ఎంప్లాయ్‌మెంట్ బెగ్గర్స్, ప్రొమోషన్ బెగ్గర్స్, లవ్ బెగ్గర్స్... ఇలా అసంఖ్యాకంగా బెగ్గర్స్ తగులుతూనే వుంటారు. వీళ్ళందర్లో నా అభిప్రాయంలో లవ్‌లీయస్ట్ బెగ్గర్స్ ఆఫ్ లవ్, లవ్ బెగ్గర్స్!'' అన్నాడు.


తనకి ఒళ్ళంతా కంపరం పుడుతోంది. ఏవిటీ మనిషి ఇలా కాల్చుకు తింటున్నాడు? ఇలా వెంటపడి వేధించటానికి కారణం ఏమిటి? తననించి అతను ఏమి ఆశిస్తున్నాడు? ఆశలే చంపుకుని బతుకుతున్న తను అతని ఆశలు— ఏవైనా వుంటే— తీర్చేందుకు సిద్ధంగాలేదు. అందుకు తనకి సమర్థతా లేదు. ఇలా ఆలోచిస్తూ ఇంకా అక్కడే కూర్చుంటే మళ్ళీ ఏ రకమైన సంభాషణ సాగిస్తాడో నన్న భయంతో కుర్చీలోంచి లేచిపోబోయింది. చటుక్కున అతను చెయ్యిపట్టుకున్నాడు.

''ప్లీజ్ వెళ్ళకండి మాధురీ! మీతో మాట్లాడటానికి ఇంతకంటే మంచి

అవకాశం నాకు దొరకదు. ఏ బీచ్‌కో నాతో రమ్మంటే మీరు చెంపవాయగొట్టినా విచిత్రంలేదు. మీ మనస్సంత రాయైపోయింది. మీతో నా మనసులో మాట చెపుదామనే వెంటాడి మరీ వచ్చాను. రెండు ముక్కల్లో చెప్పేస్తాను. వినండి! మిమ్మల్ని చూసిన క్షణంలో నేను కలలుకనే రాకుమారి మీరేనని గుర్తుపట్టేను. మీ గురించి అన్ని విషయాలూ తెలుసుకుని మీ వ్యక్తిత్వాన్ని ఆరాధించేను. మిమ్మల్ని ప్రసన్నం చేసుకోవాలని ఎన్నో బాధలు పడ్డాను. మీ తిరస్కారాలు, మీ తిట్లూ అన్నీ చాలా ఆనందంగా భరించాను. అదంతా ఓ మధురానుభూతి. ఏడాది గడిచినా మీలో మార్పులేదు. ఇకరాదు. నా మనసులో ఒక శూన్యం ఏర్పడింది. దాన్నేదోరకంగా నింపుకోకపోతే నాకు బతుకు దుర్భరమైపోతుంది. నేను మగాణ్ణి! నాకు కోరికలున్నాయి. మీలాగా వాటిని ఆశయాలకోసం చంపుకోలేదు. నా ఆశయం సౌఖ్యవంతమైన జీవితం! కోరుకున్న భార్యతో శారీరకంగా, మానసికంగా తృప్తిగా సంసారం గడపాలన్న తపన! వయసు ముదిరిపోతోంది. ఈ ఒత్తిడితో దారితప్పి పతనం కావటం నాకిష్టంలేదు. అందుకే మీ బొమ్మని మనసులోంచి తప్పించేశాను. బాధగానే వుంది. ఏం చెయ్యను మరి? తప్పనిసరి!'' అని ఆగేడతను.

''ఇంతకీ మీరేం చెప్పదల్చుకున్నారు?'' అడిగింది తను.

''నా కోసం తపించిపోతున్న ఓ యువతిని నా జీవితంలోకి ఆహ్వానిస్తున్నాను. ఆమె నాకోసం అయినవాళ్ళనీ, ఈ లోకాన్ని తృణప్రాయంగా త్యజించటానికి కూడా సిద్ధంగా వుంది. నేను కోరుకున్న మనిషిని ఎలాగూ దక్కించుకోలేకపోయాను. కనీసం నన్ను కోరుకుని, ప్రతిక్షణం ఆరాధించే ఆ



ప్రేమైక మూర్తికైనా నేను దక్కుతాను! మీ ఆశయం కోసం మీరు అన్ని సుఖాలూ వదులుకుని రాతిబొమ్మలా మారిపోగలిగేరు. కాని నేను మీలా ఆత్మబలం వున్నవాణ్ణికాను. మునీశ్వరుణ్ణికాను. మామూలు మనిషిని. ఉప్పూ కారం తింటున్నవాణ్ణి!''

''ఇదంతా నాకెందుకు చెప్తున్నారు?''

''ఆమె మీ చెల్లెలు వీణ కనక! మీకు చెప్పటం నా బాధ్యత. మీ జీవిత విధానాన్ని మీకు నచ్చినట్లు నిర్ణయం చేసుకునే హక్కు మీకుంది. కాని ఇతరుల జీవిత విధానం నిర్ణయించే అధికారం మీకులేదు. ఆమె సుఖసంతోషాలకి మాత్రం అడ్డుపడి పాపాన్ని మూటకట్టుకోకండి! ప్లీజ్! వస్తాను!'' అంటూ అతను హాల్లోంచి బైటికి వెళ్ళిపోయాడు.

పిలవాలనుకుంది. పిలవలేకపోయింది. లేచి అతని వెనకే పరిగెత్తాలనుకుంది. అదీ చేతకాలేదు. శక్తి నశించినట్లయింది. శిలలా కుర్చీకి అంటిపెట్టుకుని వుండిపోయింది. కళ్ళు మసకబారి పోయినై. సినిమా అయ్యేక ఇంటికి ఎలా చేరిందో తనకే అర్థంకాలేదు.

విజయ్ తనమీద కక్ష తీర్చుకుంటున్నాడా? వీణ దృష్టి మళ్ళించి వల్లో వేసుకుని, దాని చదువుకు స్వస్తి చెప్పించాలని ప్రయత్నిస్తున్నాడా? తద్వారా తన ఆశయానికి సమాధి కట్టించాలని కంకణం కట్టుకున్నాడా? అసలు అతను చెప్పింది నిజమేనా? దాని చదువుకోసం, తన కుటుంబంకోసం ఎన్నో కష్టాలు పడుతూ, ఎన్నెన్నో అవమానాలు ఎదుర్కొంటూ జీవచ్ఛవంలా బతుకుతున్న తనతో మాటమాత్రం చెప్పకుండా అతని వెంటపడుతున్నదా వీణ? ప్రేమకోసం తనని కూడా వదులుకోవటానికి సిద్ధపతుతోందా?

అది వాస్తవమని కొద్ది రోజుల్లోనే తెలిసిపోయింది.

''ఏవిటే వీణా ఇదంతా?'' అనడిగింది ఓ రోజు రాత్రి పదకొండవుతూండగా ఇంటికి చేరిన చెల్లెల్ని నిలదీసి.

''దీన్ని ప్రేమ అంటారక్కా! నీకు తెలీదులే! ఎందుకంటే నీకు నీ ఇల్లూ, ఆఫీసు, నీ ఆశయసాధన తప్ప మరే ఆలోచనా లేదు. నీ చుట్టూ నువ్వో గిరి గీసుక్కూచున్నావ్! నీకు హృదయం, స్పందన అంటే బొత్తిగా తెలీవు. అంచేతనే ప్రేమించడం, ప్రేమ పొందటం ఎంత మధురమైన అనుభవమో నీకు అర్థంగాదు. కోరుకున్నవాడి ఎదురుగా కూర్చున్నప్పుడు కలిగే అనుభూతి మాటల్లో చెప్పటానికి సాధ్యంగానంత గొప్పదక్కా!''

''అవును నాకు తెలీదు. నేనో జడపదార్థాన్ని. నాకు హృదయం లేదు. స్పందన లేదు. ఒప్పుకుంటాను! కాని నువ్వు ఆ ఇంపోస్టర్‌గాడి వల్లోపడి చదువు నాశనం చేసుకుంటావా? ఇన్నేళ్ళ నా కష్టాన్ని వృధా చేస్తావా?''

''అలా ఎందుకనుకోవాలక్కా! చదువు పూర్తి చెయ్యటం నా లక్ష్యం! అది నాకు బతుకు తెరువు అవుతుంది. దాన్ని మర్చిపోయే ప్రసక్తిలేదు. విజయ్‌ని కోరుకోవటం అంటావా? అది నా హృదయానికి సంబంధించింది. నా

బతుకుని స్వర్గం చేస్తుంది. అతన్ని పోగొట్టుకుని నరకంలో బతకటం నా వల్లకాదు.. అసలే నా విజయ్ గతంలో ఎవరినో ఆరాధించి, ఆమె తిరస్కారానికి బలైపోయిన భగ్నజీవి. నా ప్రేమాభిమానాలతో, సానుభూతితో మనిషయ్యాడు. నీ మాటవిని అతన్ని కాదని మళ్ళీ అతని జీవితంలో చిచ్చుపెట్టలేను.''

''అతన్ని కాదు పొమ్మన్నదెవరో నీకు చెప్పలేదా?''

''విజయ్ చాలా లోతైన మనిషక్కా! ఎంత అడిగినా చెప్పలేదు. చెబితే ఆ రాతి మనిషిని వదిలిపెడతానా? వెళ్ళి చెడామడా దులిపేసి వచ్చేదాన్ని. విజయ్ లాంటి ప్రేమైక మూర్తిని కాదన్న ఆవిడగారి మూర్ఖత్వాన్ని బైటపెట్టి వచ్చేదాన్ని. హృదయం లేని ఆడదంటే నాకు చెడ్డ కంపరమక్కా!'' అంటూ విసురుగా వీణ గదిలోకి వెళ్ళి తలుపేసుకుంది.


తను దుఃఖాన్ని దిగమింగుకోవటం మినహా మరేమీ చెయ్యలేకపోయింది. కాలం గడుస్తుంటే వీణ అతనితో తిరుగుతుండటం ఎక్కువైపోయింది. వయసులో ఉన్న పిల్ల జీవితానుభవాలు బొత్తిగా లేని ఆవేశంతో ప్రవర్తిస్తోంది. విజయ్ మదించిన మగాడు. వీణలోని ప్రేమ బలహీనతని ఆసరాగా తీసుకుని ఏ క్షణంలో దాన్ని తన పశువాంఛకి బలిపెడతాడో! వీణని కాపాడ్డం ఎలా... ఎలా... ఎలా?

వీణని రక్షించుకునే ప్రయత్నంలోనే యిష్టం లేకపోయినా అతన్ని ఒప్పించి, స్కూటర్ మీద బీచ్ కి వెడుతోంది. శరీరం మీద కారం చల్లుకున్నట్లున్నా గత్యంతరం లేక అతని స్పర్శని భరించగలుగుతోంది...

''మేడమ్! దిగదల్చుకోలేదా?'' అంటూ విజయ్ మాధురిని ఆలోచనల్లోంచి బైటపడేశాడు. ఆమె చటుక్కున కిందికి దిగింది. ఇద్దరూ ఇసుకలో చాలాదూరం నడిచి జనానికి దూరంగా కూర్చున్నారు.

విజయ్ అటూ ఇటూ చూసి, ''ఇక్కడ శనక్కాయలూ గట్రా దొరకవు మేడమ్! కొనిపెట్టకుండా తప్పించుకుందామనేనా ఇంతదూరం లాక్కొచ్చారు?'' అన్నాడు.

''జీవితమంటే మీకు చిన్న పిల్లలు



చీర

''పక్కింటి పార్వతికి వాళ్ళాయన వారానికో చీర తెస్తారు. మీరూ ఉన్నారు ఎందుకూ?'' అలిగింది శ్రీదేవి.

''అలా అనకు. నాకూ తేవాలనే వుంటుంది కానీ ఆవిడకి తెచ్చి నీకు తేకపోతే ఏం బావుంటుంది చెప్పూ'' తాపీగా అన్నాడు భర్త భగవంతం.

--కె.జనార్దన్ (రాయవరం)

చిరుతిళ్ళు తినాలనుకునేంత తేలిక విషయంలా తోస్తోందా?'' అనడిగింది మాధురి చాలా సీరియస్‌గా.

''నిరాశా నిస్పృహలు ఎదురైనప్పుడు చిరునవ్వు వెనకాలే బాధని దాచుకోవడం నాకు అలవాటైపోయింది మాధురీ! మీకుమల్లే సీరియస్‌గా తీసుకుంటే ఒంటి స్తంభం మేడలో బతుకే దక్కేదినాకు. అదెలాంటిదో మిమ్మల్ని చూస్తేనే తెలుస్తుంది'' అన్నాడు విజయ్.

మాధురి కొంచెంసేపు ఆగి, ''విజయ్! మీరు నామీద కక్ష సాధిస్తున్నారు. అవునా?'' అనడిగింది.

''నేనా? కక్ష సాధిస్తున్నానా? ఏం మాటలు మాధురీ! ప్రేమించినందుకు రిజెక్ట్ చేసి శిక్షించింది మీరు! వీణ ప్రేమని పొంది బాధల నుంచి విముక్తి పొందుదామనుకుంటున్న నాకు, ఆమెని దూరం చెయ్యాలని ప్రయత్నిస్తూ శిక్షిస్తున్నదీ మీరే! పైగా నన్ను బ్లేమ్ చేస్తున్నారు! మీరు చాలా తెలివైనవారు. మీ కత్తికి రెండుపక్కలా పదునుంది!''

''వీణ భవిష్యత్‌ని నాశనం చెయ్యకండి. ఆమెని ఒదిలిపెట్టండి ప్లీజ్! మీ వ్యామోహంలో పడి అది మిమ్మల్ని కాదనే స్థితికి వచ్చేసింది. మెడిసిన్ చదువైనా మానేస్తుందట! కాని మిమ్మల్ని మాత్రం ఒదులుకోనంటోంది. ఈ మాయలోంచి దాన్ని బైటపడేసే శక్తి మీకేవుంది విజయ్! దాని లక్ష్యం సిద్ధించేందుకు మీరే సాయపడండి.'' అన్నది గద్గదికంగా.

''అంటే మీ వుద్దేశం వీణకి దూరమై పోవాలనే గదా! మిమ్మల్ని ప్రేమిస్తే మీరూ ఛీ కొట్టేరు. ఆమె నన్ను ప్రేమిస్తే నేనామెని ఛీ కొట్టాలి! నేనూ, వీణా, ఆమెతోపాటు మీరూ, అందరం కట్టకట్టుకుని ఏడుస్తూ కూర్చుందామంటారా? అదేనా మీరాశించేది? మీ నిజస్వరూపం ఇప్పుడు అర్థమైంది నాకు. మీరు సుఖపడలేరు! మీ చుట్టూ వున్నవాళ్ళు సుఖపడితే మీరు చూళ్ళేరు! అందరూ మీలాగా ఏడుపుగొట్టు మొహాల్తో వర్ధిల్లుతూవుండాలి! నో! అయ్ నెవర్ ఎలవ్ యిట్ టు హాపెన్! మీ ధోరణి చూస్తుంటే మమ్మల్ని విడగొట్టేందుకు మీరెంతకైనా తెగించగలరనిపిస్తోంది. నేనేం చెయ్యాలో నాకు తెలుసు! ఈ రాత్రి వీణ ఫ్రండింట్లో పార్టీకి ఎటెండై, ఇంటికి వెళ్ళకుండా సరాసరి నా రూంకి వస్తానంది సరిగ్గా పన్నెండు గంటలకి. ఇన్నాళ్ళ మా స్నేహంలో నేనిప్పటిదాకా ఆమెని స్పర్శించలేదు. వీణ ఎంత రెచ్చగొట్టినా నేను చలించక మా శాంక్టిటీ కాపాడుకుంటూ వచ్చాను. ఈ రోజు మాకు తొలిరోజవుతుంది. శారీరకంగా ఆమెని నా సొంతం చేసుకుంటాను. ఈ లోకంలో ఏ శక్తి నన్ను అడ్డగలదో చూస్తాను.'' అంటూ విజయ్ లేచి పెద్దపెద్ద అంగలేస్తూ స్కూటర్ వైపు నడిచిపోయేడు. మాధురి ఎంత పిలిచినా అతను వినిపించుకోలేదు. స్కూటర్ స్టార్ట్‌చేసి రివ్వున దూసుకుపోయాడు.

మాధురి చాలాసేపు అక్కడే ఇసుకలో ఒంటరిగా ఏడుస్తూ వుండిపోయింది. ఆమె ఏడుపు సముద్ర ఘోషలో

కలిసిపోతోంది.

* * *

ఎక్కడో దగ్గర్లో వున్న యింట్లో గోడ గడియారం రాత్రి పదకొండు గంటలు కొట్టింది. రావలసిన వ్యక్తి కోసం నిరీక్షిస్తూ ఏదో నవల చదువుతూ బెడ్‌మీద పడుకున్నాడు అతను. ఆమె ఏ క్షణంలోనైనా రావొచ్చు. వస్తుందా నిజంగా? లేక తను నిరాధారమైన ఊహల్లో తేలిపోతున్నాడా? ఏమో! ఎనీ హౌ ఇది చాలా డేంజరస్ గేమ్!

కాన్సన్‌ట్రేషన్ నిలవడంలేదు నవలమీద. విసుగ్గా పక్కన పడేశాడు. హఠాత్తుగా కరెంటుపోయింది. అతనిలో చాలా నిరుత్సాహం ఆవరించింది. ఎప్పటికి వస్తుందో ఏవిటో! పవర్ కట్ లేకపోయినా ఈ మధ్య చీటికీమాటికీ కరెంట్ పోవటం, గంటా గంటన్నర దాకా రాకపోవటం అలవాటైపోయింది.


అతను కదలకుండా బెడ్‌మీదే వుండిపోయేడు. కొవ్వొత్తి ఎక్కడుందో వెతకడానికి కూడా బద్ధకంగా అనిపించింది. కిటికీలోంచి సముద్రపు గాలి చల్లగా వీస్తోంది. ఫాన్ ఆగిపోయిందన్న లోటు ఫీలవలేదు. ఓ పావుగంట గడిచింది. దగ్గరగా మూసివున్న వీధి తలుపు తెరిచిన చప్పుడైంది. చప్పున లేచి కూచున్నాడు. మెత్తని అడుగుల చప్పుడు దూరం నుంచి దగ్గరైంది. రెండు క్షణాల్లో గది గుమ్మంలో ఓ స్త్రీ ఆకారం! నీడలా!

"లోపలికి రా వీణా! నీ కోసం యింటి తలుపులే కాదు, హృదయ కవాటాలు కూడా తెరిచేవుంచేను." అన్నాడు వణుకుతున్న కంఠంతో. కంఠం ఒక్కటేకాదు, అతని ఒళ్ళంతా కంపించిపోతోంది.

ఆమె నెమ్మదిగా బెడ్‌దాకా వచ్చింది. అతను చేతులు జాపి ఆప్యాయంగా ఆత్రంగా ఆమె శరీరాన్ని అందుకున్నాడు. గుండెలకి అదుముకుంటూ వెనక్కివాలేడు.

ఆమె ఉక్కిరి బిక్కిరవుతోంది. అతని వూపిరి ఆమె చెక్కిళ్ళకీ, మెడ ఒంపులో వెచ్చగా తగుల్తోంది. ఆమె సమున్నత వక్షోజాలు అతని వక్షస్థలానికి హత్తుకుపోతున్నాయి.

## 600 స్త్రీలు




ప్రతిభాషలోని ప్రతిమాటకూ పర్యాయపదాలు వుంటాయి. వివిధ సందర్భాలలో ఉపయోగించడానికి వీలుగా ఈ పదాలను సృష్టించడం జరిగింది. హంగేరియన్ భాషను పరిశీలించినట్లయితే ఆ భాషలో స్త్రీకి 600 పర్యాయపదాలున్నాయట! ఆహారానికి 330 పదాలున్నాయి. కర్జూర పండుకి అరబ్బీ భాషలో దాదాపు వంద పర్యాయపదాలున్నాయట! అయితే వాటిల్లో ఎక్కువగా వాడుకలో వున్నవి కొన్నే!

"వీణా! మై ఏంజిల్" అన్నాడతను తమకంగా.

"ష్! డోంట్ డిస్టర్బ్ మై మూడ్ విత్ అన్నెసెసరీ వర్డ్స్" అని ఆమె అతని చెవిలో రహస్యం చెపుతున్నట్లుగా అంది. అతని చేతులామె దుస్తుల్ని ఒక్కొక్కటిగా తొలగిస్తుంటే నిస్సహాయంగా వుండిపోయింది. అంతా చీకటి. ముఖభావాలేవీ చూసే అవకాశంలేని పరిస్థితి. కొద్దిసేపట్లో రెండు నగ్నదేహాలు విశాలమైన బెడ్‌మీద సృష్టి రహస్యాన్ని ఛేదించటానికి, వరద వెల్లువై పొంగే ఉద్రేకం, అగ్నిపర్వత ముఖద్వారంలోంచి ఎగదన్నుకొచ్చే మహోగ్రజ్వాలలన్నీ ఏకీకృతమైనట్లు నిలువెల్లా కాల్చేస్తున్న కోరిక, చల్లార్చుకుందుకి పడే తపనతో ఒకదానితో ఒకటి, ఒకదానిలో ఒకటి పెనవేసుకు పోతున్నాయి. తియ్య తియ్యని హింసకి గురవుతున్నాయి. అలసిపోతున్నాయి. ఆయాసపడుతున్నాయి. ఆనందసాగరాన్ని మధిస్తున్నాయి. కాలం స్తంభించింది. అపారమైన సంతృప్తి పొందిన శరీరాలు పరస్పర ఆలింగనంలో సేదదీర్చుకుంటున్నాయి స్వేదతప్తమై.

"థాంక్యూ డాలింగ్! యుగయుగాల నా నిరీక్షణ ఈనాటికి ఫలించింది!" అన్నాడతను ఆమె శరీరాన్ని నిలువునా స్పృశిస్తూ. ఆమె అతని బంధనంనుంచి విడివడింది. బెడ్‌కి కాళ్ళవైపు పడున్న తన దుస్తుల్ని కష్టంమీద వెతుక్కుని, ఆ చీకట్లోనే వేసుకుంది.

"సమయానికి కరెంటు పోవటం నా దురదృష్టం వీణా! నాకూ నీకూ ఇది మొట్టమొదటి అనుభవం. ఈ అనుభవం నీ మనసు మీద వేసిన అనుభూతుల ఛాయల్ని నీ ముఖంలో చూసి తరించే అవకాశం లేకపోయింది." అన్నాడతను.

"చూడకపోవడమే మంచిది విజయ్!" అన్నది గంభీరంగా ఆమె. గతుక్కుమన్నాడు విజయ్.

అదే క్షణంలో లైట్లు వెలిగినై.

"మాధురీ!" అన్నాడతను.

"అవును విజయ్! నేనే! ఇందుకోసమే గదా నువ్వు మా జీవితాలలో ప్రళయం సృష్టించింది? ఈ ప్రళయానికి నా చెల్లెలు వీణ బలికాకూడదనే నన్ను నేను బలిపెట్టుకున్నాను" అన్నది మాధురి వెక్కి వెక్కి ఏడుస్తూ. విజయ్ ఆమెకి దగ్గిరిగా వెళ్ళేడు. ఆమె ముఖాన్ని రెండు అరచేతుల్లోనూ ఇమిడ్చి "అలా ఎందుకనుకోవాలి మాధురీ! మన జీవితాలు పరస్పరం ముడిపడ్డాయని అనుకోవచ్చుగా!" అన్నాడు. మాధురి తెల్లబోయి చూసింది అతని ముఖంలోకి.

"వీణకన్నా ముందే, దానికి తెలీకుండా వచ్చి, ఏ ఆడదీ పోగొట్టుకోడానికి ఇష్టపడని శీలాన్ని నా స్వార్థంకోసం కోల్పోయినదాన్ని వీణకి నువ్వు దక్కకూడదని యిలా చేశాను. నీకు నామీద అసహ్యం లేదా?" అనడిగింది.

విజయ్ నవ్వేడు.

"డియర్ మాధురీ! నీకు వల్లమాలిన పట్టుదల వుంది. నిజానికి నువ్వొట్టి ఇన్నోసెంట్! వీణకోసం నువ్వెంతకైనా

తెగిస్తావని నాకూ, వీణకీ బాగా తెలుసు! ఇదంతా మనిద్దర్నీ కలపడం కోసం వీణ వేసిన మాస్టర్ ప్లాన్! షి ఈజ్ ద లేడీ బిహైండ్ ద కర్టెన్! నీ ఆశయంకోసం నువ్వీ సాహసం చేశావు. నిన్ను శాశ్వతంగా స్వంతం చేసుకోవాలని వీణ ఆడమన్నట్లు ఆడేను. అయ్ నో ఇటీజే డేంజరస్ గేమ్!'' అన్నాడు.

హఠాత్తుగా సుడిగాలిలా వచ్చింది వీణ.

''అక్కా! ఏవిటే ఇదీ? చీర తిరగేసి కట్టుకున్నావ్? ఇంటి దగ్గిర్నుంచే ఇలా వచ్చావా? లేక ఇక్కడికి వచ్చాక మారిందా?'' అని గలగలా నవ్వేసింది.

''వాట్ హాపెండ్ బావా? ఏవిటిద్దరూ అలా సీరియస్‌గా వున్నారు? మీ ప్రైవసీలోకి చొరబడ్డానని కోపంగా వుందా? అయినా కావలసినంత ఏకాంతం యిచ్చిన తరవాతే వచ్చాను. ఏవిటక్కా మాట్లాడవు?'' అన్నది మాధురి బుగ్గలు నిమురుతూ.

''చాల్లే! చేసిందంతా చేసి పరామర్శిస్తున్నావ్ ప్రేమగా!'' అంటూ మాధురి సిగ్గుతో తలవంచింది. ఆమె ముఖం కందిపోయింది.

''బావా! సిగ్గుపడే మా అక్క ఎంత అందంగా వుందో చూసేవా? ఇంత అపురూపమైన అందం లోకంలో ఎక్కడైనా దొరుకుతుందా అసలు? ఇంపాసిబుల్! ఈ పువ్వుని భద్రంగా కాపాడుకుంటావా?'' అనడిగింది వీణ విజయ్‌ని.

''గుండెల్లో దాచుకుంటాను వీణా. మీ అక్క నన్ను కటాక్షించాలి కదా!'' అన్నాడు విజయ్.

''వీణా! ఎందుకే మీరిద్దరూ కలిసి నాలో ఇంత ప్రళయం సృష్టించారు?'' అనడిగింది మాధురి.

''మధురాతి మధురమైన ప్రణయ భావాన్ని, హృదయంలో మారుమూల చీకటి కోణాల్లోంచి బైటికి తీసుకురావాలని. వైరాగ్య స్థితిలోంచి అనురాగమయ ప్రపంచంలోకి నడిపించాలని. అక్కా! నన్ను క్షమించు! నీతో చాలా అబద్ధాలు చెప్పేను! కటువుగా మాట్లాడేను. ఆ బిహేవియరంతా కేవలం నటన. నీకోసం నటించాను. నేను డాక్టర్ని కావటం కోసం నీ జీవితాన్ని, నీ సుఖాన్నీ కొవ్వొత్తిలా కరిగించేస్తున్నావ్! అది చూసి నేను భరించలేకపోతున్నానక్కా!'' అన్నది వీణ రుద్ధ కంఠంతో.

''మాధురీ! నీ ఆశయసాధనకి ఏ ఆటంకం కలిగించను. ఈ దాసుడు అనుక్షణం నీ ఆజ్ఞకోసం చేతులు కట్టుకుని నిలబడతాడు. ఇప్పటికైనా...'' అని ఆగేడు విజయ్.

''సంతోషించానుగాని, నాకు చెడ్డ నీరసంగా వుంది. కాసిని టీ నీళ్ళైనా పోస్తావా విజయ్?'' అనడిగింది మాధురి.

''నాకూ అలాగే వుంది డియర్! ఫ్లాస్కులో పాలు రెడీగా వున్నాయ్! మీ ఇద్దరూ చెరో చెయ్యీ వేస్తే చాలు! రెండు నిముషాల్లో వేడిగా టీ తాగచ్చు!'' అంటూ విజయ్ వంటగదిలోకి దారితీసేడు. మాధురీ, వీణా ఒకరి బుజాలమీదొకరు చేతులు వేసుకుని అతన్ని అనుసరించేరు.

*